సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

బుధవారం, ఆగస్టు 21, 2024

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



తెలంగాణ ప్రభ (కరీంనగర్) : సంచలనాల కోసం, మీడియాలో హెడ్ లైన్ల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పై పొంతన లేని వ్యాఖ్యలు చేయడం కేంద్ర మంత్రి బండి సంజయ్ కి అలవాటుగా మారిందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఫైర్ అయ్యారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కాంగ్రెస్ పై చేసిన విమర్శలను ఖండిస్తూ మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అవినీతి కేసుల్లో మాజీ మంత్రి కేటీఆర్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అరెస్టు చేస్తారని ఇటీవలే బండి సంజయ్ పేర్కొన్నారని తెలిపారు. ఈ విషయంలో సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పై 100 శాతం నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారని పేర్కొన్నారు. వారం తిరక్క ముందే మళ్లీ ఉల్టా పల్టా, అర్థం పర్థం లేకుండా బండి సంజయ్ మాట్లాడుతూ అనవసరంగా కాంగ్రెస్ పై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఒకసారి మాజీ మంత్రి కేటీఆర్ ను అవినీతి కేసుల్లో సీఎం రేవంత్ రెడ్డి తప్పకుండా అరెస్టు చేస్తారు నమ్మకం ఉందని బండి సంజయ్ మెచ్చుకున్నారని చెప్పారు. మరోసారి కాంగ్రెస్ పెద్దల తో కేసీఆర్ మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపణలు చేయడం ఎంతవరకు కరెక్టో ప్రజలకు సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మాజీ సీఎం కేసీఆర్ తో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకోవాల్సిన కర్మ కాంగ్రెస్ కు లేదని, కాంగ్రెస్ పార్టీ ఒక పెద్ద మహాసముద్రం అని పేర్కొన్నారు. కాంగ్రెస్ గురించి చిల్లర మల్లరగా మాట్లాడడం బండి సంజయ్ మానుకోవాలని, లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ముఖ్యమంత్రిని కాంగ్రెస్ ను ఒకసారి మెచ్చుకోవడం మరోసారి తిట్టడం బండి సంజయ్ కి నిత్యం అలవాటుగా మారిందని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. ప్రజలకు జ్ఞాపకశక్తి తక్కువ ఉంటుందని, వారికి జ్ఞాపకం ఉండదని, ఏది పడితే అది మాట్లాడితే ప్రజలు గుర్తుంచుకోరని బండి సంజయ్ భావిస్తుంటారని తెలిపారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, బండి సంజయ్ ఎప్పుడు ఏ విధంగా ఎలా మాట్లాడుతారు అనేది వారికి అర్థమైందని, కాంగ్రెస్ పై లేనిపోని విమర్శలు చేస్తూ ప్రజల్లో మరింత చులకన కావద్దని బండి సంజయ్ కి వెలిచాల రాజేందర్ రావు సూచించారు. ఆస్ట్రిచ్ పక్షి ఉన్న స్వభావం బండి సంజయ్ కి ఉందని, ఆ పక్షి లాగా బండి సంజయ్ నిత్యం వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. బండి సంజయ్ తానే గొప్ప వ్యక్తినని నిత్యం అనుకుంటూ కాంగ్రెస్, ముఖ్యమంత్రి పై నిత్యం ఆరోపణలు చేయడం సరికాదని సూచించారు. మీకు దమ్ముంటే కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టు.. కేంద్ర ప్రభుత్వం మెడలు వంచి పెద్ద ఎత్తున నిధులు రాబట్టాలని వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు.

- మొన్ననే కేటీఆర్‌ను సీఎం రేవంత్ రెడ్డి అరెస్ట్ చేస్తాడు అంటివి..
- వంద శాతం నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేస్తివి..
- ఇప్పుడేమో కేసీఆర్ కాంగ్రెస్ పెద్దలతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని ఆరోపణలు చేస్తున్నావ్..
- పొంతన లేని వ్యాఖ్యలు చెయ్యకు..
- ప్రజల్లో పరువు తీసుకోకు..

బండిపై మండిపడిన
వెలిచాల

## ఉల్టా పల్టా మాట్లాడడం

# బంద్ చెయ్



## రాజీవ్‌గాంధీ సేవలు మరవలేనివి

### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు వనిత ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : దేశ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అందించిన సేవలు మరువలేనివని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత అన్నారు. మంగళవారం మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. సాంకేతికంగా దేశం అభివృద్ధి చెందిన వెనుక రాజీవ్ గాంధీ ముందు చూపు ఉందని కాముని వనిత అన్నారు. ఆయన అందించిన సేవలు మరువలేనిమని తెలిపారు. కార్యక్రమంలో రమాదేవి, హారిక రెడ్డి, రాజ్యలక్ష్మి, అరుణ, సరిత, రోజా పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

### కలెక్టర్‌కు ఏబీవీపీ వినతి

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సస్పెండ్ చేయాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి రాఖీ కట్టకుండా విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ తక్షణం సస్పెండ్ చేయాలి కోరుతూ కలెక్టర్ కు ఇచ్చిన వినతి పత్రంలో కోరినట్లు తెలిపారు. పిల్లల పట్ల దురుసుగా వ్యవహరించిన ప్రిన్సిపాల్ ను తక్షణం సస్పెండ్ చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో శావనపల్లి ప్రశాంత్, నితిన్, ధనుష్, వెంకటేష్, వంశీ పాల్గొన్నారు.





## దేశం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనుడు రాజీవ్‌గాంధీ

### సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు ప్రకాష్

తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) : మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించిన త్యాగధనుడి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు. మంగళవారం గాంధీ చౌరస్తా వద్ద మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి 8వ వేడుకలు నిర్వహించారు. అని చిత్రపటాన్ని కి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ సమగ్రత కోసం లౌకిక వాదం పరిరక్షణ కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన త్యాగధనుడని అన్నారు. రాజీవ్ గాంధీ అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టెక్స్‌టైల్ డిప్లమో కోర్స్ సద్వినియోగం చేసుకోవాలి

**టీజీ సీఓ జనరల్ మేనేజర్ అశోక్ రావు**

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లైన్ టెక్నాలజీ కోర్సను సద్వినియోగం చేసుకోవాలని టిజిసిఒ జనరల్ మేనేజర్ వి అశోక్ రావు అన్నారు. మంగళవారం చేనేత జౌళి శాఖ కార్యాలయంలో టెక్స్టైల్ కోర్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు హాజరైన టీజీ సీఈవో జనరల్ మేనేజర్ అశోక్ రావు మాట్లాడుతూ టెక్స్ టైల్ పరిశ్రమ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న కోర్సును పరిశ్రమలోని యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. భవిష్యత్తు సవాలను ఎదుర్కొనేందుకు కోర్సు దోహదం చేస్తున్నాను అన్నారు. సదస్సులో చేనేత జౌళి సహాయ సంచాలకులు సాగర్, ఎస్ఎస్సి యూనిట్ల నిర్వాహకులు చేనేత సహకార సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



## పోచారానికి క్యాబినెట్ హోదా కోటగిరిలో సంబరాలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గం ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ సలహాదారుడుగా క్యాబినెట్ హోదాను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో కోటగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మండల కాంగ్రెస్ నాయకులు, సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు సంబరాలను నిర్వహించారు. అనంతరం టపాకాయలు పేలుస్తూ స్వీట్లు పంచి పెట్టుకున్నారు. పోచారం శ్రీనివాస్ రెడ్డి గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వ్యవసాయ మంత్రిగా కొనసాగారు. ఆయనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారునిగా నియమించడం పట్ల కోటగిరి నాయకులు,రైతులు హర్షం వ్యక్తం చేశారు. కోటగిరి మండలం తరపున సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞత ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. బాన్స్ వాడ నియోజకవర్గంలోని రైతుల పట్ల అధిక నిధులను తీసుకొచ్చి రైతుల సమస్యను పరిష్కరిస్తూ సహాయ సహకారాలు అందిస్తారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు జుబేర్ హైమద్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు జానకిరామ్, మండలంలోని రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ దరఖాస్తులపై దృష్టి పెట్టాలి

- జిల్లాలో వచ్చిన అర్జీలు మొత్తం 42,941
- సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, చేపట్టాల్సిన చర్యలపై ఆయా శాఖల ఉన్నతాధికారులు, అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలు, జిల్లాలోని ఆయా గ్రామాల నుంచి మొత్తం కలిపి 42,941 దరఖాస్తులు వచ్చాయని వెల్లడించారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల స్క్రూటినీ చేసే అధికారులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్ యాప్ డౌన్ లోడ్ చేసే విధానం, వివరాల నమోదుపై వివరించారు. దరఖాస్తుల స్క్రూటినీ నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. దరఖాస్తులలో అవసరమైన సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పర్యటించి వివరాలను సేకరించాలని, జిల్లాలో ఉన్న ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ప్రకారం అవసరమైన బృందాలను ఏర్పాటు చేసి వారు వివరాలు సేకరించి యాప్ లో నమోదు చేయాలని సూచించారు. సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం/మున్సిపాలిటీలలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన చేసి జిపిఎస్ ద్వారా సదరు భూమికో ఆర్డినేట్స్ పక్కాగా నమోదు చేస్తారని, అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్ జోన్ , నాలా,చెరువులు ,హెరిటేజ్ బిల్డింగ్ , డిఫెన్స్ ల్యాండ్ పరిధిలోవి కావని ధ్రువీకరించాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఫీల్డ్ వెరిఫికేషన్ 3 నెలలో పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ భూముల విషయమై అందరి వద్ద సమాచారం ఉండాలని స్పష్టం చేశారు. నీటి వనరులు, కాలువలు చెరువుల ఆక్రమణలకు పాల్పడలద్దని అధికారులకు సూచించారు. కలెక్టరేట్, మున్సిపాలిటీల్లో హెల్ప్ డెస్క్ లు, టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇక్కడ డీటీసీపీఓ అన్సారీ, డీపీఓ వీర బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వర్గీకరణను వ్యతిరేకిస్తూ నేడు భారత్ బంద్‌కు పిలుపు

**తెలంగాణ ప్రభ (ఇల్లంతకుంట) :** ఎస్సీ, ఎస్టీలను వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఈనెల 21న జరిగే భారత్ బంద్ ను విజయవంతం చేయాలని ఇల్లంతకుంట మాల మహానాడు యువజన సంఘం సభ్యులు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజకీయ పార్టీలు తమ స్వార్ధ ప్రయోజనాల కొరకు వర్గీకరణ పేరుతో ఎస్సి,ఎస్టీలను విభజించి పాలించేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మాల మహానాడు యువజన సంఘం సభ్యులు చాతర్ల రాజు, చాతర్ల బాబు, న్యాత అనిల్, మామిడి మహేందర్, మామిడి పర్శరాం, ఎలుక రాము, మామిడి సురేష్ పాల్గొన్నారు.





## భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** ఎస్సీ, ఎస్టీలకు వర్గీకరిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా మాల మహానాడు ఆధ్వర్యంలో కోటగిరి బందును విజయవంతం చేయాలని కోటగిరి మండల మాల మహానాడు అధ్యక్షుడు మిర్జాపూర్ చిన్న సాయన్న పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యాసంస్థలు ప్రవేట్ పాఠశాలల దుకాణ సముదాయ హోటల్ రైస్ మిల్ మెడికల్ యజమానులకు భారత్ బందుకు సహకరించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అంబేత్కర్ సంఘం అధ్యక్షులు రాములు జంగం సాయిలు,పాల సాయి, పాల గంగారం, పుప్పల రవికుమార్ బ్యాగరి మారుతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బంద్‌కు సహకరించాలి

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** ఎస్సీ వర్గీకరణకి అనుకూలంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా బుధవారం బహుజన్ సమాజ్ పార్టీ, జాతీయ బహుజన సంఘాల పిలుపు మేరకు భారత్ బంద్ కి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి,మాల మహానాడు బోధన్ డివిజన్ ఉపాధ్యక్షుడు కారం స్వామి,మాల మహానాడు బోధన్ పట్టణ నాయకులు పి.యాదగిరి, బీఎస్పీ బాన్సువాడ అసెంబ్లీ ఇంచార్జీ నీరడి ఈశ్వర్, దాసరి శ్యామ్, ఇందురు సాయిలు, విద్యాసాగర్, సునీల్, నాయకులు పాల్గొన్నారు.



# హిందువులపై దాడులను నిరసిస్తూ పోతంగల్ బంద్

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** పోతంగల్ మండల కేంద్రంలోని బంగ్లాదేశ్‌లోని హిందువులపై దాడులను నిరసిస్తూ హిందు సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో మంగళవారం బంద్ నిర్వహించారు. హిందు సంఘాలు, వివిధ సామాజిక సంఘాలు, పలు పార్టీల నాయకులు పాల్గొని నిరసన తెలిపారు. వ్యాపారుల సముదాయాలు, విద్య సంస్థలు, స్వచ్ఛందంగా బంద్ పాటిస్తూ హిందూ సంఘాల నాయకులకు మద్దతు తెలిపారు .ఈ కార్యక్రమం సందర్భంగా సాయంత్రం మండల కేంద్రంలో శాంతి యుత క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. కొవ్వొత్తులతో అంగడి బజార్ నుండీ బస్‌స్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి, బంగ్లాదేశ్ అల్లర్లలో మరణించిన వారి ఆత్మకు శాంతి కలగాలని మౌనం పాటించారు. తక్షణమే హిందువులపై దాడులు ఆపాలని, ఆదేశ ప్రభుత్వం రక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.కోల్‌కతాలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్‌పై అత్యాచారం చేసి, హతమార్చిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రకాష్ పటేల్, రమేష్ సెట్, మక్కయ్య, మోహన్, బజరంగ్ హనుమాన్లు,పబ్బ శేఖర్, వర్ని శంకర్, ప్రశాంత్ సెట్,ఓమన్న పటేల్, గంధం రాజు, బజరంగ్ దత్తు, తదితరులు ఉన్నారు.

